DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13-02-2026

# భద్రాద్రి 'స్తంభన'.. కార్మిక గర్జన




- మోడీ సర్కార్ విధానాలపై భగ్గుమన్న కార్మికులు
- పట్టణంలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె
- లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు ఐక్య పోరాటాలు ఆగవు - ఏజే రమేష్
- సంఘీభావం ప్రకటించిన ఏఐటీయూసీ, టీఎస్ యుటిఎఫ్

11




# స(ర్వం)ర్వే మయం

## లోపభూయిష్టంగా రెవెన్యూ సర్వే

- 100 కోట్ల భూ కబ్జా లెక్క తేల్చడంలో విఫలమైన రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు?
- 1027 చ||గ|| భూ ఆక్రమణ నిజమే అంటున్న విశ్లేషకులు
- బఫర్ జోన్,ఎఫ్టిఎల్ ఊసే లేదు
- నాలా కబ్జా పై నో కామెంట్స్
- ప్రభుత్వ భూమి లోనే శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణాలు

2

- కబ్జా దారులకు కొమ్ము కాస్తున్న ఆ శాఖాధికారులు
- కబ్జా జరిగిందంటు వస్తున్న విమర్శలు స.నెం.210లో
- కానీ విచారణ జరిపింది సర్వే నెం.209 లో

ప్రభుత్వ భూమి కనపడితే చాలు, ఎవరి కన్ను పడతదో..ఎవరి కైవసం చేసుకుంటారో...తెలీకుండాపోతుంది...ఒక్కసారి ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లోకి వెళితే తిరిగి రావడమనేది జరగదని అందరికీ తెలుసు. అందుకే ప్రభుత్వ భూమి ఎక్కడుందో భూతద్దం పెట్టి వెతికి మరి అందులో ఉన్న లొసుగులు తెలుసుకుని రియల్టర్లు కైవసం చేసుకోవడంలో ముందుంటారు.ఇలాంటి వారి చెర నుండి కాపాడేందుకే ప్రభుత్వం కొన్ని శాఖలను ఏర్పాటు చేసి ఆయ శాఖాధికారులను నియమించింది.అయితే కొందరు అవినీతి అధికారులు ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులతో చేతులు కలిపి కంచె చేనును మేసిన చందాగా ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడడంతో కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఈ క్రమంలోని ఖైరతాబాద్,బేగంపేట శివారు ప్రాంతం అయ్యే సరికి ఎవరు వచ్చి విచారణ చేపడుతారులే అనుకున్నారో...ఏమో... ఎంచక్కా పావు ఎకరం భూమిని దర్జాగా కబ్జా చేసేరు.అంతే కాదు నకిలీ పత్రాలు సృష్టించి భూమిని విక్రయించినట్లు కోర్ట్ లో సైతం కేసులు వేసినట్లు తెలుస్తోంది.కూకట్ పల్లి నుండి ప్రవహించే నాలాని సైతం ఆక్రమించుకుని శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ అక్రమ నిర్మాణాలు జరుపుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు అర్థం పోస్తున్నట్లుగా వారి పై పడిన మారకలను తుడుచుకుని క్లీన్ షీట్ తెచ్చుకుని నిర్మాణాలు జరపాల్సింది పోయి, హరి బరిగా చాలా వేగంగా నిర్మాణాలు జరుపుతున్నారు.

డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్:

## వైద్య సేవల్లో అలసత్వం వద్దు



10

- పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి -- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- భద్రాచలం ఏరియా ఆసు పత్రిలో ఆకస్మిక తనిఖీ

## ఓడిపోతానన్న భయం..

పంచిన 'నజరానాలు'

వెనక్కివ్వాలంటూ కాంగ్రెస్ అభ్యర్థి రచ్చ



10

- అశ్వరావుపేటలో వింత ఘటన
- రోడ్డెక్కిన మహిళలు.. కుక్కర్లు వాపస్



# స(ర్వం)ర్వే మయం

**కూకట్ పల్లి నుండి ప్రవహించే నాలా సుమారు 50 మీటర్ల వరకు ఉన్న అతిపెద్ద నాలా 30 మీటర్ల మేర స్థలం వదిలి నిర్మాణాలు జరపాలి కానీ ఇక్కడ నాలా కి నిర్మాణాలకు మధ్య కనీసం 10 మీటర్లు కూడా ఉండదని స్థానికులు చెపుతున్నారు.అంతేకాదు ఫోటో లో చూసిన అర్థం అవుతుంది**



హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ రెవెన్యూ మండలం బేగంపేట లోని బ్రాహ్మణ వాడి సర్వే నంబర్ 210 లో అక్రమ నిర్మాణాలు జరుపుతున్న శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పై చర్యలు తీసుకోవడంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధి కారులు విఫలమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు ప్రభుత్వ భూమికి లీగల్ అనుమతులు ఇచ్చి శ్రీ వాసవి ఇన్ఫ్రా స్ట్రక్చర్ సంస్థకి కట్టబెట్టారన్నదే ప్రధాన ఆరోపణ కావడం విశేషం. ఈ వ్యవ హారంలో జరిగిన అక్రమాలపై కళ్లకు కట్టినట్లుగా డిడి9 వార్త ప్రచు రించిన కథనాలకు జిల్లా కలెక్టర్ సైతం స్పందిం చి రహస్య విచారణ చేపడు తున్నట్లుగా సమాచారం. అధికారులు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్ప టికీ, అధికారులు చేసిన సర్వే పార దర్శకంగా జరగలేదని విశ్లేషకులు భావి స్తున్నారు. ఈ క్రమంలోనే సర్వే చేసిన రెవెన్యూ అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం ఏమిటంటే బ్రాహ్మణవాడి సర్వే నంబర్ 210 లో సదరు నిర్మాణ సంస్థ నిర్మాణాలు జరుపు తుంది అయితే 209 లో అధికారులు సర్వే చేసినట్లు చెపుతు న్నారు.నిజానికి 209 లోనే నిర్మాణ సంస్థ స్థలం అని చెపుతున్న అధికారులు వారిది కాని స.నెం..210 భూమిలో నిర్మా ణాలు ఎలా జరుపుతారు?అనే అనుమానాలు కొత్తగా లేవనేత్తాయి. ఈ ఆలోచన అధికారులకు రాకపోవడం శోచనీయం, అంతే కాదు సర్వే జరిపి అక్కడ గతంలో ఇల్లులు కూడా ఉన్న ట్లుగా సర్వే లో పేర్కొన్నారు కానీ అక్కడ ఉన్న భూమి విస్తీర్ణం ఎంత?అందులో ఎంత శాతం గతంలో ఇల్లులు ఉన్నాయి,అసలు మిగిలిన భూమి 5793 చదరపు గజాలు అయితే 7919 చదరపు గజాలు ఎక్కడి నుండి వచ్చింది అనే ప్రశ్నలు సమాధానాలు సర్వే లో తెలపకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే నంబర్ 210 లో రెండు ఎకరాల భూమి ఉన్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లని బట్టి తెలుస్తోంది. మనోహర్ కేవులేఖర్ అనే వ్యక్తి ఈ భూమిని 1923 లో కొనుగోలు చేశాడు.అయితే నారాయణ రావు అనే వ్యక్తికి 2420 చదరపు గజాలు, సీతా బాయి భర్త రామారావుకు 638 చదరపు గజాలను 1924 లో విక్రయించినట్లుగా పత్రాలను పరిశీలిస్తే తెలుస్తుంది.అయితే మనోహర్ కేవులేఖర్ కి నలుగురు అన్నదమ్ములు,చెల్లెలు తులశభాయి ఉండడంతో మిగిలిన భూమితో పాటు ఇల్లు కూడా గిఫ్ట్ డీడ్ కింద రాసి ఇచ్చారు.తులశభాయికి నర్సింగరావు దేశపాండే,గోవిందరావు దేశపాండే లతో పాటు కుమార్తె శకుంతల తారాభా యిలు ఉన్నారు.శకుంతల తారభాయికి ఇద్దరు కుమార్తెలు,భర్తలు మరణిం చడంతో తులశభాయి 1982 లో ఇద్దరికీ కలిపి 829 చదరపు గజాలను గిఫ్ట్ డీడ్ ఇచ్చింది.రెండు ఎకరాలు అంటే 9680 చదరపు గజాలు అందులో 3887 చదరపు గజాలు పోతె 5793 చదరపు గజాల స్థలం ఉన్నట్లు రెవెన్యూ రికార్డులను బట్టి తెలుస్తుంది. న ర్సింగరావు దేశపాండే కుమారుడైన లక్ష్మి



తెలంగాణ ప్రభుత్వం

In response to the orders of the Dist. Administration on the above reference the above said work was entrusted to Mandal Surveyor of Khairtabad Mandal for compliance.

Accordingly, he has proceeded to the subject land along with Mandal Girdawar of Khairtabad and they are enquired & reported that, previously a Old House was existed in the subject land it is falls in TS.No.15, Block-E, ward No.93 correlated to Sy.No.209/p of Khairtabad Village and Mandal. As per Town Survey Land Register the Col.No.10 is recorded as " Raghunath" and Col.No.20 is recorded as " Sri Tulasi Bai W/o. Sri Rama Rao Deshpande" and as per ground status the said land comes under correlated to Sy.No.209/p in TS.No.15, Block-E, WardNo.93 of Khairtabad Village and Mandal.

In view of the above the Adverse news they have mentioned the Sy.No.210 was verified, as per TSLR Records it is falls in TS. No's. 19/p, 20/1, 20/2, 21/p, 22, 23, 24, 25/1, Block-E, WardNo. 210 of Khairtabad Village and Mandal on ground there are exist Houses.

కాంత్ దేశపాండే డాక్యుమెంట్ నంబర్ 70/2013 అగ్రిమెంట్ సేల్ డీడ్,జీపీఏ చేసుకుని దాని ద్వారా సేల్ డీడ్ నంబర్ 71/2013 లో 1200 చదరపు గజాలు,సేల్ డీడ్ నంబర్ 72/2013 లో సేల్ డీడ్ ద్వారా మరో 800 చదరపు గజాలు ఎస్ వి & ఆర్ ఎస్ కనస్ట్రక్షన్స్ కు లక్ష్మి కాంత్ దేశపాండే,రవి మోహన్ రెడ్డి లు విక్రయించారు.అంతేకాకుండా ఇరువు రు కలిసి గోవిందరావు దేశపాండే చెందిన వారసత్వం గా వచ్చిన భూమి 3959 చదరపు గజాల భూమిని వారి వారసులకు తెలియకుండా నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి శ్రీ వాసవి ఇన్ఫ్రాస్టక్చర్ నిర్మాణ సంస్థకు విక్రయించారనట్లు సమాచారం. మిగిలిన 7919 చదరపు గజాల భూమిని నర్సింగరావు దేశపాండే,గోవిందరావు దేశపాండే పంచుకున్నారు.మిగిలిన భూమి ఎంతంటే 5793 చదరపు గజాలు మాత్రమే అయితే 7919 చదరపు గజాల భూమి వీరికి ఎక్కడి నుండి వచ్చింది అన్నదే ప్రశ్నగానే మిగిలిపోయింది.ఈ భూమి ఎక్కడి నుండి వచ్చింది,అనేది తేల్చడంలో అధికారులు విఫలమయ్యారన్నది వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.కొంత విక్రయించగా మిగిలిన భూమి వారసులకు పంచగా ఉన్న భూమి 5793 చదరపు గజాలే,అయినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు 6456.9 స్క్వేర్ మీటర్లు అనుమతులు జారీ చేయడం పై వచ్చిన వార్తలకి అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడం వెనుక అధికారులు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ స్కెచ్, రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండా జిహె చ్ఎంసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు ఫేవర్ చేసేందుకు అదనంగా 1027.61 స్క్వేర్ యార్డ్స్ కు అనుమతులు జారీ చేసారు,అంటే పావు ఎకరం భూమి,సుమారు 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమికి లీగల్ అనుమతులు జారీచేసి శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి అప్పగించారని వస్తున్న ఆరోపణలకు కూడా అధికారులు సమాధానాలు ఇవ్వకపోవడం పై అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఆ కోణం లో విచారణ జరపక పోవడం గమనార్హం.అంతే కాదు అసల అక్కడ ప్రభుత్వ భూమే లేదంటున్న అధికారులు వారు చేసిన సర్వే లో సర్వే నంబర్ 210 ఆనుకుని ప్రభుత్వ భూమి ఉంది అనడానికి ఆధారం పివి నరసింహారావు భవన్ ఉంది.అప్పట్లో ప్రధాన మంత్రి పివి నర్సింగరావు తన గురువు మీద ఉన్న మక్కువతో స్వామి రామానంద తీర్థ స్మారక కార్యాలయం ట్రస్ట్ నిర్మించి నట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఈ భూమి గతంలో ప్రభుత్వం ద్వారా కేటాయించబడినదని సమాచారం. ఇది రెవెన్యూ అధికారులు కనపడక పోవడం విశాసం,అంతేకాదు రామానంద తీర్థ స్మారక కార్యాలయంని ఆనుకునే శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ నిర్మాణాలు జరుపుతుంది.ఆ క్రమంలోనే పావు ఎకరం ప్రభుత్వ భూమి శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఆక్రమించి ప్రభుత్వ భూమిలోనే నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. అంతేకాదు గోవిందరావు దేశపాండే కుటుంబీకులు ఓ అడ్వకేట్ ద్వారా తమ భూమికి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించారని సికింద్రాబాద్ కోర్ట్ లో ఫిల్ వేసి భూ వివాదం తేలేంతవరకు ఎటువంటి నిర్మా ణాలు చేపట్టకుండా చర్యలు తీసు కోవాలని కోర్ట్ లో కోరినట్లుగా తెలిసింది. ఇకనైనా లోపభూయిష్టంగా జరిపిన సర్వేని పరిగణలోకి తీసుకోకుండా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తో విచారణ చేపడితే నిజ నిజాలు బయటికి వస్తాయని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల

- పెండింగ్ మొత్తాలను వెంటనే విడుదల చేయాలి : మంత్రి సీతక్క



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ. 387 కోట్లు విడుదల చేసింది. ఇదివరకే మొదటి విడతగా రూ. 259.36 కోట్లు విడుదల చేసిన కేంద్రం, తాజా విడతతో కలిపి ఇప్పటివరకు మొత్తం రూ. 646.36 కోట్లు తెలంగాణ రాష్ట్రానికి అందించినట్లు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తిచేసి, కేంద్ర ప్రభుత్వం కోరిన అన్ని విధాల సమాచారం, నిధుల వినియోగ వివరాలను సమర్పించిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా ఈ నిధులు విడుదలైనట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, గ్రామీణ రహదారుల మెరుగుదల వంటి పనులకు ఈ నిధులను వెచ్చించనున్నారు. అయితే 15వ ఆర్థిక సంఘం కింద తెలంగాణకు మొత్తం సుమారు రూ. 3,000 కోట్ల వరకు నిధులు రావాల్సి ఉండగా, ఇప్పటికీ సుమారు రూ. 2,400 కోట్ల వరకు నిధులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. గ్రామాల సమగ్రాభివృద్ధి, స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం దృష్ట్యా పెండింగ్ నిధులను ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయం అత్యంత అవసరమని, గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని మంత్రి తెలిపారు.

**మంత్రి సీతక్క సంతాప ప్రకటన**

బిగ్ టీ వీ చైర్మన్ విజయ్ రెడ్డి తండ్రి శ్రీ వెన్నం రాఘవేంద్రరెడ్డి గారు స్వర్గస్తులైన వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి, విషాదానికి గురయ్యానని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, స్నేహితులు మరియు పరిచయ వర్గాలకు కూడా తీరని లోటనీ అన్నారు. రాఘవేంద్రరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నానని సీతక్క తెలిపారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే విరమించుకోవాలి..

- లేబర్ కోడ్స్ రద్దు చేయాలి..
- సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె .....
- తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన....
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట,ఫిబ్రవరి,12( డి డి 9 వార్త)**

కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ అధ్యక్షతనఆశ ,అంగన్వాడి,గ్రామపంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ ,హమాలి,రైతు, వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ నిరసన తెలిపారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల్ని కాల రాసిందని ఆయన ఆరోపించారు. రోజుకు 178 రూపాయలతో కార్మికుడు కనీస వేతనంగా నిర్ణయించడం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.. మంత్రులు ఎమ్మెల్యేలు లక్షలాది రూపాయల వేతనం తీసుకుంటూ కార్మికుడికి కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు యజమాన్యాలకు కొమ్ముకాస్తూ కార్మికులకు సమ్మె చేసి హక్కు,సంఘం పెట్టుకునే హక్కు లేదని చట్టం చేయడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులను తొలగిస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు . కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే ప్రభుత్వం పతనం కావడం ఖాయమని ఆయన మండిపడ్డారు.అంతేకాకుండా వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఎల్ఐసి లోకి 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి దేశ ఆర్థిక వ్యవస్థకి తీరని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్పగించి డిజిటల్ మీటర్లు పెట్టి వినియోగదారులపై భారం మోపడం కోసం కుట్ర జరుగుతుందని అన్నారు. విత్తన చట్టం రైతు వ్యతిరేక చట్టాలు ఇప్పటికైనా ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గమనించాలని అన్ని వర్గాల ప్రజల ఐక్యమై పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోదిల చిట్టిబాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, కొట్టే కృష్ణారావు మహిళా సంఘం మండల నాయకురాలు రాజేశ్వరి,సువర్ణ ,సిఐటియు మండల కమిటీ నాయకులు పద్మారాణి,ఎస్ భాగ్యమ్మ,సిహెచ్ అరుంధతి, సిహెచ్ దీప,ఏ ధనలక్ష్మి,.సిహెచ్ పద్మ

బత్తుల రమణమ్మ, సుభద్ర,గరుగు ఐలయ్య,దుస్సా సతీష్, నూకల కృష్ణ,గరుగు అయిలయ్య, సమ్మక్క

ఓదేలు, తహరుద్దీన్,అబ్బాస్, రైతు సంఘం మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి,కాప కోటేశ్వరరావు, గోపిశెట్టి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధిపై పార్లమెంట్ లో ప్రశ్నించిన కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 12 (డిడి 9 వార్త) బ్యూరో**

తెలంగాణలో విమానాశ్రయాల మౌలిక వసతుల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా మౌలిక వసతుల పెంపుపై ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల సామర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 34 మిలియన్‌కు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. కార్గో టెర్మినల్-2, ట్రాన్సిట్ లౌంజ్ ప్రారంభించడంతో పాటు సుమారు రూ.1,325 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపింది. ప్రధాన రహదారి విస్తరణ, బ్రావో టాక్సీవే పొడిగింపు పనులు కొనసాగుతున్నాయని పేర్కొంది. అలాగే బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే రీసర్ఫేసింగ్, పేవ్‌మెంట్ అప్‌గ్రేడేషన్, పెరిమిటర్ రోడ్ విస్తరణ వంటి పనులు పూర్తయ్యాయని, వీటికి రూ.42 కోట్ల వ్యయం చేసినట్లు కేంద్రం అంగీకరించింది. తెలంగాణలో విమాన రాకపోకలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్రం ఇప్పటివరకు దశలవారీ అభివృద్ధి పేరుతో ఆలస్యం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నతో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది. ప్రాంతీయ అనుసంధానం పెంపు కోసం మరిన్ని నిధులు, వేగవంతమైన పనులు అవసరమని, తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు.





# మచ్చాపూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహా ఆవిష్కరణకు హాజరైన మంత్రి సీతక్క

- పది వేల విరాళం, అభివృద్ధికి హామీలు

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 12 (డి డి 9 వార్త)**

మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం, ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోచమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరిపై తల్లి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోచమ్మ తల్లి గుడి చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం, భక్తుల కోసం మంచినీటి బోర్ ఏర్పాటు, దేవాలయానికి వెళ్లే దారికి సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అదనంగా, దేవాలయానికి పది వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే మచ్చాపూర్ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న భూదాన్ భూముల సమస్యపై కూడా మంత్రి స్పందించారు. ఈ సమస్య కారణంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో చర్చించి భూదాన్ భూముల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

**మంగపేట ఫిబ్రవరి 12డీడీ 9వార్త**

మంగపేట మండలం కత్తి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గంధం కిషోర్ - కావ్యల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఎటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ, మంగపేట పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్, కాకులమర్రి ప్రదీప్ రావు, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక దర్శనం



**మంగపేట, ఫిబ్రవరి 12డీడీ 9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి పుణ్యక్షేత్రాన్ని గురువారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేట వర్ధన్నపేట నియోజకవర్గాల AAO/ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ D. వీరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దేవస్థానానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన పేరు మీద ప్రత్యేక అర్చన నిర్వహించి, స్వామివారి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ఆశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలు మరియు శేషవస్త్రాలను సమర్పించారు. భక్తులతో కిటకిటలాడుతున్న ఈ పుణ్యక్షేత్రంలో అధికారులు దర్శనం చేసుకోవడం విశేషంగా నిలిచింది.

# రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడం కోసమేనా ఈ యూరియా ఆన్లైన్ బుకింగ్**
- **యూరియా బస్తాల కోసం రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
- **మల్లంపల్లి బిఆర్ఎస్ మండల యూత్అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రైతులు యూరియా బస్తాల కోసం రోడ్డు మీదికి వస్తేప్రభుత్వం వైఫల్యం చెందిందని రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారని ఉద్దేశంతోనే ఈప్రభుత్వం యూరియా కోసం ఆన్లైన్ బుకింగ్ యాప్ తీసుకురావడం జరిగింది.

ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాల కోసం తీసుకువచ్చిన యూరియా బుకింగ్ యాప్ ద్వారాఅనేక తిప్పలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఫర్టిలైజర్ షాపులలో యూరియా బస్తాలు ఉండగా ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సిన అవసరం ఏముందని మొర్రిరాజుయాదవ్ అన్నారు. ఈరోజు రైతుల జీవితాలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని యాప్ లో బుక్ చేసుకున్న యూరియా బస్తాల కోసం మళ్లీ ఫర్టిలైజర్లకు పోవాల్సి వస్తుందని అదే ఫర్టిలైజర్ లో యూరియా



బస్తాలుఉంటే యాప్ ద్వారా కాకుండా రైతులకే నేరుగా ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించడం జరిగింది. ఫర్టిలైజర్ షాప్ లో లేని యూరియా ఆన్లైన్ లో బుక్ చేసుకోవడం వల్ల ఎలా లభిస్తుందో ఈ ప్రభుత్వమే చెప్పాలి అని అన్నారు. అనేకమంది రైతులకు స్మార్ట్ ఫోన్ లేక ఆన్లైన్లో బుక్ చేసుకోవడం కొరకు అనేక ఇబ్బందులకు దారి తీస్తుందని ఒకవేళ బుక్ చేసుకున్న యూరియా బస్తాలుతీసుకునే క్రమంలో కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అదేవిధంగా కౌలు రైతులకు కష్టంగా మారిందని రైతులకు ఆన్లైన్ బుకింగ్ మీద అవగాహన లేక ఇతరుల మీద ఆధార పడాల్సి వస్తుంది. కావున ప్రభుత్వం పునరాలోచన చేసి యాప్ ద్వారా కాకుండా రైతులకు నేరుగా యూరియా అందిస్తే బాగుంటుందని తెలియజేయడం జరిగింది.




# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అంటూ కదం తొక్కిన కార్మికులు

**పాలకుర్తి ఫిబ్రవరి 12(డిడి 9 వార్త)**

దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కార్మికుల హక్కులను హరించేదిగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, తదితర సంఘంల ఆధ్వర్యంలో పాలకుర్తి బస్టాండ్ నుండి రాజీవ్ చౌరస్తా మీదిగా శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీసి అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగార రమేష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని లేబర్ కోడ్స్ అమలు వల్ల ఉద్యోగ భద్రత తగ్గిపోతుందని, పని గంటలు పెరుగుతాయని, యూనియన్ హక్కులు క్షీణిస్తాయని ఆరోపించారు. ముఖ్యంగా వేతనాలు, సామాజిక భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు తెలిపారు. లేబర్ కోడ్స్ అమలు ద్వారా యాజమాన్యానికి అధిక అధికారాలు ఇవ్వడం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు 8 గంటల పని దినం హక్కును కాపాడాలని స్థిరమైన ఉద్యోగాలు ఇవ్వాలని ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానాన్ని రద్దు చేయాలని 26 వేల రూపాయల కనీస వేతనాలు చట్టబద్ధంగా అమలు చేయాలని. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని ప్రమాద భీమా వంటి కనీస అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు

# దేశవ్యాప్త సమ్మెలో కదం తొక్కిన కార్మికులు

- **జాతీయ రహదారిపై రాస్తారోకో స్తంభించిన వాహనాలు**

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 12 ( డి డి 9 వార్త )**

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగినది అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు స్కీం వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొమ్ము




శ్రీను సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు వసపంగు వీరన్న మాట్లాడుతూ దశాబ్దాల కాలము నుండి 29 కార్మిక చట్టాలను సాధించుకొని ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరచుకొనికార్మిక హక్కులను కాపాడుకుంటున్నారు దీనికి వ్యతిరేకంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుంది కార్మికులను కట్టు బానిసలుగా చేస్తా ఉంది కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే వారికి ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా గాని వాటిని అమలు పరచకుండా కార్మికులు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికుల నోట్లో మన్ను కొట్టే ప్రయత్నం చేస్తుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయకుంటే భవిష్యత్తులో కార్మిక లోకాన్ని కూడగట్టి భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు జరుపుతామని వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు జనక శ్వేత నాగ మల్లేశ్వరి మంజుల సుహాసిని బేబీ నెల్లుట్ల పుష్ప గాయత్రి పద్మ మోటమర్రి నాగేంద్ర కూరపాటి లత దోమల సత్యవతి మమత జనక పోలమ్మ తిమ్మిడి సైదమ్మ లక్ష్మి జిల్లా ఉప్పలయ్య శ్రీను గురవయ్య రామ్మూర్తి సుంచు ఉపేంద్ర పద్మ ఉప్పమ్మ భాగ్యమ్మ కోడి లింగయ్య పట్ల అంజయ్య గట్టిగుండ్ల మల్సూరు ఎస్కే మల్సూర్ మాణిక్యరావు రాము క్రాంతి కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరుసుల వెంకటేశ్వర్లు ఈ దేశ వ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలియజేశారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సిపిఎం భారీ ర్యాలీ

# విబిజీ రాంజీ బిల్లుపై ఆగ్రహం

**మంగపేట, ఫిబ్రవరి12డీడీ9వార్త**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, విబిజీ రాంజీ బిల్లును సవరణ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో భాగంగా మంగపేట మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొప్ప సమ్మా రావు మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కుదించే దిశగా కొత్త చట్టాలను తీసుకువస్తోందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను



అమలు చేయాలని చూస్తోందని మండిపడ్డారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా, పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విధానాలు రూపొందిస్తోందని ఆరోపించారు. సిపిఎం మండల సీనియర్ నాయకులు ఎల్పీ ముత్యాలు, ఎన్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచి విబిజీ రాంజీ స్కీమ్ తీసుకురావడం రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపే చర్య అని అన్నారు. దశలవారీగా ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగాలు చేసి సాధించిన చట్టాలను రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా కార్మికులు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జాన శేఖర్, సిఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కురుసం చిరంజీవి, ఆశా వర్కర్లు శ్రావ్య, రజిత, స్వరూప, ప్రభావతి, ఈనాలిని, శోభ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీకాంత, రాంబాయి, వీరాజ్యలక్ష్మి, ఈశ్వరమ్మ, గ్రామపంచాయతీ వర్కర్లు శ్రీనివాసచారి, రవీందర్, గాదె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 మంది వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు హాజరయ్యారు

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి అమెరికాతో చేసుకున్న రైతాంగ వ్యతిరేక ఒప్పందాలను రద్దు చేయాలి

- **అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య**



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**
ఏఐకేఎఫ్ అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య స్టేట్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో సార్వత్రిక జాతీయ సమ్మెను లో కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. సభనుఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు మీటింగ్ ఏర్పాటు చేసినకార్మిక సంఘాలు సభను ఉద్దేశించి జి.చంద్రయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి హక్కులు లేకుండా కార్మిక శ్రమను దోచుకునే విధంగా నాలుగు లేబర్ కోడులు ఉన్నాయని వాటి వల్ల కార్మిక వర్గం శ్రమ దోపిడీ పెట్టుబడిదారి వర్గం కార్పొరేట్లు దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు ఉన్నాయి. సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కులని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి శ్రమ దోపిడికి పాసిస్టు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని కార్మిక వర్గ ప్రయోజనాలను దెబ్బతీసి దోపిడీ పెట్టుబడిదారీ కార్పొరేట్లు కార్మికుల రక్తాన్ని పీడించే విధంగా నూతన చట్టాలు ఉన్నాయి 8 గంటల పని విధానం రద్దయి 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని ఈ నాలుగు కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు.

కేంద్ర ప్రభుత్వం రైతు లకువ్యతిరేక అమెరికాతో వాణిజ్య ఒప్పందం వెంటనే రద్దు చేయాలని ఆ ఒప్పందం మూలంగా భారతదేశ వ్యవసాయ రంగం దివాలా దీసి రైతాంగం అప్పుల పాలై భూముల అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు ఎమ్మెల్సీ ధర అందక ప్రపంచ పోటీని తట్టుకోలేక రైతులు నష్టపోతారని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు ట్యాక్స్ లేకుండా 45 లక్షల కోట్లు రూపాయల విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశ కార్పొరేట్ సంస్థలైన వాల్ మార్ట్ డి మార్ట్ రిలయన్స్ సంస్థలు ట్యాక్స్ లేకుండా దిగుమతి చేసుకొని లాభాలు గడించే విధంగా కేంద్రం కుట్రపూరితం గా ఒప్పందం చేసుకున్నదని అన్నారు అమెరికా ప్రభుత్వం అక్కడి రైతులకు సబ్సిడీలు ఇచ్చి వ్యవసాయం చేస్తుంది. మన దేశ రైతులకు సబ్సిడీ తగ్గిస్తూ ఎమ్మెస్సీ ధర అందకుండా దళారులకు అనుకూలంగా రైతులను దోచుకునే విధంగా పనిచేస్తుందని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కోత విధించి ఎరువులు విత్తనాలు ధరలు పెంచి రైతులపై భారాలు మోపుతూ భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి 18 శాతం సుంకం గట్టి అమెరికాకు ఎగుమతి చేయాలని చేసుకున్న ఒప్పందం దుర్మార్గం అయిందని ఆందోళన వ్యక్తం చేసినారు. బిజెపి మోడీ ప్రభుత్వం మేక వన్నె పులి లాంటిదని 70 కోట్ల రైతులను 20 కోట్ల కార్మిక వర్గాన్ని వాళ్ళ హక్కులను తాకట్టు పెడుతూ సామ్రాజ్యవాదులకు లొంగిపోయి ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని పార్లమెంటులో నటిస్తున్నారని ప్రతిపక్ష సభ్యుల అనుమతి లేకుండా దొంగ చాటుగా నిర్ణయాలు తీసుకుంటూ దేశ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని వెంటనే రైతులకు కార్మికులకు ప్రధాని మోడీవ్యవసాయ శాఖ మంత్రి పియెస్ గోయల్ క్షమాపణ చెప్పి నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు సిఐటీయు ఎఐసిటియు అఖిలభారత రైతు సంఘాలు నాయకులు జంపాల రవీందర్, రాజేందర్, బొమ్మిడి సాంబయ్య, అంజాద్ పాషా, పల్లవైన స్వామి, వేముల శ్రీనాథ్, ముక్కాల మల్లయ్య, కార్మికులు 150 మంది రైతులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో ఉన్నసీఎం పేసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 12( డి డి 9 వార్త)**



రాష్ట్రానికి అదనపు యూరియా..... కొత్తగూడెం ఎయిర్ పోర్టు పై కేంద్రానికి నివేదికలు ఇవ్వనున్న తెలంగాణ ప్రభుత్వం... గండుగులపల్లి నుంచి యూరియా మరియు కొత్తగూడెం ఎయిర్పోర్ట్ పై ఢిల్లీ లో ఉన్న సీఎం పేసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల.... దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఢిల్లీలో ఉన్న సీఎం పేసి అధికారులతో ఫోన్లో మాట్లాడినారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈ సీజన్లో వరి మరియు మొక్కజొన్న సాగు అధికంగా ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన యూరియాతో పాటు అదనంగా 2 లక్షల 50 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని మరియు అదేవిధంగా కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనుమతులు విషయంపై కేంద్ర విమాన యన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు కూడా కలిసి వినతి పత్రం అందజేయాలని, కొత్తగూడెం జిల్లాలో అనువైన ప్రదేశం ఉన్న దృష్ట్యా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేషీ అధికారుల ను మంత్రి తుమ్మల ఆదేశించారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖలో ఉన్న పలు పెండింగ్ సమస్యలను కేంద్రం పరిష్కారం అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని అధికారులను మంత్రి తుమ్మల ఫోన్లో ఆదేశించారు.



# ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జనగామ ఫిబ్రవరి12(డిడి9) వార్త**
జనగాం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ ఈ రోజు పరిశీలించారు. జనగాం పట్టణం లోని ఏకశిలా బి.ఎడ్. కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, టేబుల్ అమరికలు, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా చర్యలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, త్రాగు నీరు-శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా మరియు ఇతర మౌలిక వసతులపై విపులంగా పరిశీలించి, కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా మరియు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ—— *కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలక దశ. ప్రతి అంశంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, పారదర్శకత మరియు సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశంచారు. ఈ పరిశీలన కార్యక్రమంలో RDO జనగాం, మున్సిపల్ కమిషనర్,జనగాం, DE సంబంధిత అధికారులు పాల్గొన్నారు.D

# షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి గిరిజన చట్టాలకు విరుద్ధంగా

- **ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న గిరిజనేతరుల షాపులను నిలుపుదల చేయాలని**
- **మన్య సీమ పరిరక్షణ సమితి దోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మండల అధ్యక్షుడు తాటి నాగరాజు కోరారు**



**మంగపేట ఫిబ్రవరి 12డిడీ 9వార్త**
ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగపేట తాహసిల్ పరిధిలోని చల్ల రమణయ్య చల్ల రాంకీ చల్ల శ్రీహరి లు ఆంధ్ర ప్రాంతం నుంచి అక్రమంగా వలస వచ్చి అనుమతి లేని ఐరన్ షాప్ ఇటుక పెయింట్ కంకర మిషనరీలు తదితర ఎలాంటి పర్మిషన్ లేకుండా దుకాణాలు నిర్వహిస్తూ పలుమార్లు తహసిల్దార్ చెప్పిన తమరు మా ముందు అనేక సార్లు చెప్పిన కూడా లెక్క చెయ్యకుండా గిరిజన చట్టాలకు విరుద్ధంగా అనుమతి లేని భవన నిర్మాణాలు చేస్తూ ఆదివాసి గిరిజన చట్టాలను జీవోలను లెక్కచేయకుండా అవహేళన చేస్తూ గిరిజనులను దౌర్జన్యంగా దోసుకుంటున్న ఆంధ్ర వలస వాదులను గిరిజ నేతరులను గిరిజన ప్రాంతం నుండి ఖాళీ చేసి గిరిజన చట్టాలను రక్షించే విధంగా రక్షణ కల్పించాలని మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ ను కలిసి మేమోరాండం ఇచ్చిన మన్య సీమ పరిరక్షణ సమితి దోలు దెబ్బ రాష్ట్ర కమిటీ చేయు ప్రాతినిధ్యం ఏమనగా షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలోనికి గిరిజనేతరులు వలస వచ్చే ముందు పర్మిషన్ తీసుకోవాలి పర్మిషన్ పొంద కుండా అక్రమంగా వలస వచ్చి భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పనులు చేస్తూ తాహసిల్దార్ మరియు ఆదివాసి సంఘాల నుంచి చల్ల రమణయ్యకు ఎన్నిసార్లు చెప్పినా ఆదివాసులకు చెందిన గిరిజన పట్టా భూములలో అక్రమంగా భవన నిర్మాణం చేస్తున్న యస్.కె మహమ్మద్ హుస్సేన్ భవన నిర్మాణం ఆదివాసి సంఘాలు ఎన్ని సార్లు చెప్పిన వినకుండా అనుమతి లేని భవన నిర్మాణాలు చేస్తూ ఆదివాసి గిరిజన చట్టాలకు జీవోలను అవహేళన చేస్తూ గిరిజనులను నుండి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తూ గిరిజన ప్రాంతాన్ని దోసుకుంటున్నారు గిరిజన చట్టాలైన 1359 పసిలి 1ఆఫ్59, 1ఆఫ్70,పెసా చట్టం 1996, పెసా చట్టం 1998,పెసా చట్టం 2011 ప్రకారం వలస గిరిజనేతరులకు ఎలాంటి రైట్స్ లేవు చట్టాలు లేవు చల్ల రమణయ్య, ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అనుమతి లేకుండా ఐరన్ షాపు పెయింట్ షాపు కంకర ఇటుకలు సిమెంట్ లు తదితర పర్మిషన్ లేని దుకాణాలు నిర్వహిస్తూ 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలను జీవోలను అవహేళన చేస్తూ విరుద్ధంగా గిరిజనులను దౌర్జన్యంగా దోసుకుంటున్న చల్ల రామణయ్య ను ఆంధ్ర వలస వాదులను గిరిజనేతరులను గిరిజన ప్రాంతం నుండి ఖాళీ చేయించి గిరిజన ప్రాంతాన్ని కాపాడాలని రక్షించాలని మంగపేటం తాహసిల్దార్ ను కలిసి వివరించిన మన్య సీమ పరిరక్షణ సమితి దోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఆక తిరుమల రావు, మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# అనధికార ఫైనాన్స్ వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలి

- **రేణుక అక్షర మహిళా మండలి విజ్ఞప్తి**

**మణుగూరు, ఫిబ్రవరి 12, డిడి9 వార్త**

ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో కొందరు వ్యక్తులు అనధికారికంగా ఫైనాన్స్, చిట్టీ, అధిక వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తెలిపారు. ఈ కార్యకలాపాల వల్ల మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆమె పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అధిక వడ్డీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టబద్ధమైన ఆర్థిక వ్యవస్థను పరిరక్షించే దిశగా పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- **ఆధ్యాత్మిక శోభతో రామప్ప ఆలయాన్ని సుందరీకరించాలి**
- **భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.**
- **మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని సుందరీకరించాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి,ఆర్డీఓ వెంకటేష్ ఆలయ ఈవో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టమీద ముసలయ్య జాతరను జయప్రదం చేయండి ఆలయ కమిటీ చైర్మన్ తవిటి నారాయణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాయిని గూడెం (ములుగు ) ములుగు మండలంలోని రాయి గూడెం గ్రామంలో తవిటీ వారి ఇలవేల్పు గుట్టమీది ముసలయ్య జాతర ఈనెల 18 నుండి 20 వరకు జరుగుతుందని జాతర ఆలయ కమిటీ చైర్మన్ తవిటి నారాయణ తెలిపారు. ఈ మేరకు ముసలయ్య ఆలయ ప్రాంగణంలోజాతర కమిటీ సమావేశం పుష్ప క్క అధ్యక్ష తన జరిగింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తవిటి నారాయణ మాట్లాడుతూ 18 న బుధవారం రోజున గుడి



మెలుగుట 19న గురువారం రోజున వనదేవత వచ్చుట 20వ తారీఖున శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుట అదే రోజు సాయంత్రంకిలాయి గుట్ట కు వన ప్రవేశం చేయడం జరుగుతుంది. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కవిటి సభ్యులు తవిటి పుస్పక్క తవిటి రాములు.తవిటి సమ్మయ్య. తవిటి రామస్వామి. తవిటి విజయ. సర్పంచ్ ఈసం సునీత ఉప సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు.గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు వజ్జ పాపయ్య. వజ్జ విష్ణు. ఆగబోయిన పోతయ్య. రఘుపతి. వాసం నాగభూషణం. దబ్బాగట్ల స్వామి. తవిటి స్వర్ణ. నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన అఖిలపక్ష నాయకులు..

- **కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దుచేసే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరిక..**

**మణుగూరు. ఫిబ్రవరి 12 (డి డి 9వార్త)**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నాడు జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా మణుగూరు డివిజన్ పూర్తిగా మద్దతు ఇవ్వటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు మణుగూరు పట్టణం లో భారీ నిరసన ప్రదర్శనలు,ధర్నాలు నిర్వహించారు.అనంతరం అఖిలపక్షం ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఎమ్మార్వో నరేష్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. సార్వత్రిక సమ్మెకు మద్దతిచ్చిన కార్మికులకు, జేఏసీ నాయకులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. 44 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలు ప్రజలు అర్థం చేసుకొని సమ్మెకు మద్దతునిచ్చిన ప్రతి కార్మికుడు రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్దతు ఇవ్వటానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని నిరూపితమైనది అని వారు తెలిపారు.కాబట్టి ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల తీసుకుంటున్న వ్యతిరేక




నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని , కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని , మణుగూరు డివిజన్లో కొత్త మైన్స్ ఓపెన్ చేయాలని, సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలలో పనిష్మెంట్ వేతనం రికవరీ చేయకుండా నిలుపుదచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలగపల్లి .జాన్ మణుగూరు బ్రాంచ్ ప్రెసిడెంట్ (SCMC&OSLU), పి.వీరభద్రం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రెటరీ, నెల్లూరు.నాగేశ్వరరావు(సిపిఎం) రవి, కోటేశ్వరరావు, సుధాకర్,మల్లేష్, నరసింహారావు భద్రమ్మ,శ్రీను ఇంకా అఖిలపక్ష నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# జి.ఓ. నెం. 70ను వెంటనే ఉపసంహరించుకోవాలి

- **షెడ్యూల్డ్ ఏరియా ప్రజల న్యాయ హక్కులను హరించవద్దు**
- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు బార్ అసోసియేషన్ వినతి**

**భద్రాచలం, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త)**

షెడ్యూల్డ్ ఏరియా ప్రజల న్యాయ హక్కులకు భంగం కలిగించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జి.ఓ. ఆర్టీ నెం. 70ను తక్షణమే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. గురువారం నాడు బార్ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

**ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం సరికాదు:**

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం మాట్లాడుతూ.. ఫిబ్రవరి 6, 2026న ప్రభుత్వం విడుదల చేసిన ఈ జి.ఓ ద్వారా సివిల్ న్యాయ పరిపాలన అధికారాలను తిరిగి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం అత్యంత



దురదృష్టకరమన్నారు. ఇది షెడ్యూల్డ్ ఏరియాలో నివసించే గిరిజనులు, ఇతర వర్గాల న్యాయ హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉన్న పటిష్టమైన న్యాయ వ్యవస్థను ఈ నిర్ణయం బలహీనపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**మొబైల్ కోర్టుల ప్రాధాన్యతను గుర్తించాలి:**

1990లో ఏర్పాటు చేసిన మొబైల్ కోర్టులు మారుమూల గిరిజన గ్రామాల్లోని పేదలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయాన్ని అందిస్తున్నాయని న్యాయవాదులు గుర్తుచేశారు. కోర్టుల చుట్టూ తిరగలేని ఆదివాసీలకు ఈ వ్యవస్థ ఎంతో ఊరటనిచ్చిందని, తాజా జి.ఓ వల్ల ఆ వ్యవస్థ నిర్వీర్యమై, ప్రజలు న్యాయానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో హైకోర్టు సైతం మొబైల్ కోర్టులు శాశ్వత ప్రాతిపదికన ఉండాలని స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకుని, షెడ్యూల్డ్ ఏరియా ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, కె. శ్రీమన్నారాయణ, ఎం. గణపతిరావు, రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, పి. తిరుమలరావు, అవులూరి సత్యనారాయణ, పడిసి శ్రీనివాస్, చీమల నరసింహారావు, తాతా లలిత, అరుణ శ్రీ, రమా, పి. భాస్కరరావు, బండి రాంప్రసాద్, తరుణి రేఖ, అనిల్, కొరస కృష్ణార్జునరావు, ఎం. సంధ్యారాణి, సల్మా, గాయత్రి, బి. రామకృష్ణ, కారం రమేష్, ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.





# శివ పార్వతుల కళ్యాణం కళ్యాణం కమనీయం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు
- శివయ్యకు అభిషేకం చేసిన ఎమ్మెల్యే శంకర్ దంపతులు
- రామేశ్వరం బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త (ఫిబ్రవరి12)...**

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత మహిమానిత్వమైన,స్వయంభూ లింగం శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆయన సతీమణి అనురాధ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం రామేశ్వరంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ నిర్వహణ అధికారి శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ దంపతులతో స్వామి వారికి అభిషేకం చేయించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.దంపతులు లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్,కృష్ణ,నవీన్,బుడ్డ నరసింహా, మంకాళి శ్రీశైలం,అలాగే కాంగ్రెస్ నేతలు అగ్గనూరు బస్వం,చల్లా శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్, తుపాకుల శేఖర్,రాయికల్ శ్రీనివాస్, భార్గవ కుమార్ రెడ్డి,సంపత్ కుమార్, పినమోని శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

**ఈ లోకాన్ని చల్లగా చూడు శివయ్య**

ఈ లోకాన్ని చల్లగా చూసే స్వామి ముక్కంటి శివయ్య అని ఆయన ఆశీసులు భక్తులపై ఎల్లవేళలా ప్రసరిస్తాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఆయన కరుణా కటాక్షాలతో ప్రభుత్వం ప్రజలను చల్లగా పాలిస్తుందని అన్నారు. శివరాత్రి మహాదిన పర్వాన బ్రహ్మోత్సవాలు ప్రభుత్వ అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ఆయనను సన్మానించారు.

**రామేశ్వరం లో బ్రహ్మోత్సవాల సమయం**

ఫరూక్ నగర్ మండలం రామేశ్వరంలో ఈనెల 11వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయనీ ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ కుమార్ తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి మొదటి రోజు గణపతి పూజ, రుద్ర హోమం, ధ్వజారోహణం ప్రతిష్ట తదితర కార్యక్రమాలు ఉంటాయి .12వ తేదీన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 13న నంది సేవ,అగ్ని గుండాలు తదితర కార్యక్రమాలు ఉంటాయి. 14న రుద్రాభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారు. 15వ తేదీన మహాశివరాత్రి ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయి. 16న రుద్రహోమం పూర్ణాహుతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం జరుగుతుంది.18న శివతీర్థంతో కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు వెల్లడించారు.భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు...



# ప్రైవేట్ పాఠశాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ జానకీ రామ్ రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 12(డిడి 9 వార్త)**

పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సీఐ జానకీ రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భద్రతే ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి, అధిక వేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అలాగే వాహనాల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండాలని హెచ్చరించారు విద్యార్థులను ఎక్కించేటప్పుడు, దింపేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని డ్రైవర్లను కోరారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని సీఐ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పోలీస్ సిబ్బంది ,ఆయా ప్రయివేట్ పాఠశాల డ్రైవర్లు పాల్గొన్నారు

# ప్రాణం పోసిన భద్రాచలం వైద్యులు

- ఒక్క గ్రాము రక్తంతో మృత్యువు అంచుల్లోకి.. 'గోల్డెన్ అవర్'లో చికిత్సతో పునర్జన్మ
- వైద్య బృందాన్ని, బాలుడిని పిలిపించి అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త):**

సాధారణంగా మనిషి శరీరంలో రక్తం 10 నుంచి 14 గ్రాములు ఉండాలి. కానీ, ఆ బాలుడి ఒంట్లో రక్తం కేవలం ఒక్క గ్రాము కంటే తక్కువకు పడిపోయింది. ప్రాణం దీపంలా కొట్టుమిట్టాడుతోంది. నరాల నుంచి రక్తం తీసి పరీక్షించే అవకాశం కూడా లేని ఆ క్లిష్ట పరిస్థితుల్లో.. భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు ఆ చిన్నారికి సంజీవనిలా మారారు. మృత్యువుతో పోరాడుతున్న ఛత్తీస్‌గఢ్ గిరిజన బాలుడిని 'గోల్డెన్ అవర్'లో కాపాడి అపర ధన్వంతరిలుగా నిలిచారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే..**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కిష్టారం గ్రామానికి చెందిన మల్లం నరేష్ (రెండున్నరేళ్లు) తీవ్రమైన ఆయాసం, పొట్ట ఉబ్బడం, జ్వరం మరియు ఒంటిపై మచ్చలతో ఈ నెల 5న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరాడు. బాలుడిని పరీక్షించిన శిశువైద్య నిపుణులు డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, పరిస్థితి అత్యంత విషమంగా ఉందని గుర్తించారు. రక్త పరీక్షలు చేయగా.. రక్త శాతం ఒక గ్రాము కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది.

**కార్పొరేట్ స్థాయిలో చికిత్స..**

సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన కేసులను హైదరాబాద్‌లోని నిలోఫర్ లేదా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తుంటారు. అయితే, ఆ గిరిజన కుటుంబం నిస్సహాయతను గుర్తించిన వైద్యులు, సమయం వృథా చేయకుండా భద్రాచలంలోనే చికిత్స ప్రారంభించారు. వారం రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించారు. దీంతో బాలుడి రక్త శాతం 1 గ్రాము నుంచి 8 గ్రాములకు పెరిగింది. పూర్తి కోలుకున్న బాలుడిని గురువారం ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ చేశారు.



**వైద్య బృందానికి కలెక్టర్ ప్రశంసలు..**

ఈ అద్భుత విజయం గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, బాలుడిని మరియు చికిత్స అందించిన వైద్యులను తన కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి నిజమైన సంజీవనిగా పనిచేస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి నా అభినందనలు" అని కొనియాడారు. తల్లి లేని ఆ బాలుడిని కంటికి రెప్పలా చూసుకుంటున్న ఆరేళ్ల అక్కను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి, వారికి పోషక పదార్థాలను అందజేశారు. ఈ చికిత్సలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ మార్గదర్శకత్వంలో డా. రాజశేఖర్ రెడ్డి, డా. క్రాప విజయ్ మరియు ఎమర్జెన్సీ వార్డ్ నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.



# జీవో 70ని రద్దు చేయాలి

**భద్రాచలం, ఫిబ్రవరి 12 డిడి9 వార్త**

స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు గురువారం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావును ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తున్న జీవో నెంబర్ 70ని వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. అనంతరం వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా మొబైల్ కోర్టులు సరిగ్గా నిర్వహించకపోవడం వల్ల గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ కోర్టులు యథావిధిగా, పారదర్శకంగా నడిచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి (BAS) ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మ, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, భద్రాచలం పట్టణ పెద్దలు తెల్లం రమణయ్య, AEWC రాష్ట్ర నాయకులు కొండ్రు వీరస్వామి, ఆదివాసి యువ నాయకులు కొమరం చంటి తదితరులు పాల్గొన్నారు



# న్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బీఎన్ఎస్ఎస్ అమలు

- విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత
- ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 12, డిడి9 వార్త**

నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం,బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# అన్నదాతకు 'కాపర్' కష్టం

- ములుగు జిల్లాలో రెచ్చిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు



ములుగు జిల్లాలో సాగు భారమై, ప్రకృతి పగబట్టినా మొక్కవోని ధైర్యంతో సాగు చేస్తున్న రైతులకు ఇప్పుడు "కాపర్ వైర్ల దొంగలు" నిద్రలేకుండా చేస్తున్నారు. దొంగలు ముఠాలుగా ఏర్పడి, రాత్రికి రాత్రే ట్రాన్స్‌ఫార్మర్లను తుత్తునియలు చేస్తూ లోపల ఉండే విలువైన కాపర్ వైర్‌ను అపహరిస్తున్నారు.

**నిర్వీర్యమవుతున్న రక్షణ వ్యవస్థ?**

గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో ఈ దొంగతనాలు నిత్యకృత్యమయ్యాయి. గోవిందరావుపేట మండలంలో కేవలం ఆరు నెలల కాలంలోనే 8కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాడ్వాయి మండలంలో ఒకే రైతు దుర్గం రమణయ్య ట్రాన్స్‌ఫార్మర్‌ను రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు దొంగిలించడం దొంగల తెగింపుకు నిదర్శనం.

వరుస దొంగతనాలు జరుగుతున్నా ఇప్పటివరకు ఒక్క నిందితుడిని కూడా పట్టుకోకపోవడం పోలీసు యంత్రాంగం వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది.

**సాగు సంక్షోభంలో రైతు**

గతంలో కరెంట్ కోసం పొలాల గట్లపై పడుకున్న రైతులు, నేడు ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకోవడానికి ప్రాణాలకు తెగించి పొలాల వద్ద కాపలా కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం వల్ల కరెంట్ సరఫరా ఆగిపోయి, సమయానికి నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. రైతులకు అదనపు భారంగా దొంగతనం జరిగిన ప్రతిసారీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కోసం నిరీక్షించడం, దరఖాస్తులు చేసుకోవడం రైతుకు అదనపు మానసిక వేదనకు గురి అవుతున్నాడు. ఇది ఒంటరిగా చేసే పని కాదు, పక్కా ప్రణాళికతో ముఠాలుగా ఏర్పడి చేస్తున్న దొంగతనం.

**తక్షణమే కావాల్సిన చర్యలు**

పోలీస్ శాఖ ఈ అంశాన్ని కేవలం ఒక దొంగతనంగా చూడకుండా, రైతు జీవనాధారంపై జరుగుతున్న దాడిగా పరిగణించాలనీ కోరుతున్నాం. జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి, గస్తీ పెంచాలి,పాత సామాన్ల దుకాణాలపై కాపర్ వైర్ కొనుగోలు చేసే వ్యాపారులను విచారిస్తే దొంగల మూలాలు బయటపడే అవకాశం ఉంది. పోలీసు అధికారులు రైతులతో కలిసి గ్రామాల్లో రాత్రి పూట నిఘా పెంచాలనీ కోరుతున్నాం. సామాన్యుడు నమ్మేది పోలీసు వ్యవస్థనే. అకాల వర్షాలతో కుదేలైన రైతును, ఈ దొంగల బారి నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ ముఠాలను ఆదిలోనే అరికట్టకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అయ్యే ప్రమాదం ఉంది. వెంటనే పోలీసు యంత్రాంగం స్పందించి ఈ కాపర్ వైర్ దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పిల్లల చదువుపై ఐటిడిఏ పీఓ సీరియస్

- ఉద్దీపకం వర్క్ బుక్ అమలులో నిర్లక్ష్యం వద్దు
- మారుమూల జిపిఎస్ పాఠశాలల్లో ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థుల వెనుకబాటుపై అసంతృప్తి.. నెల రోజుల్లో మార్పు రావాలని ఆదేశం



**దుమ్ముగూడెం ఫిబ్రవరి 12 డిడి9 వార్త**

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

గురువారం నాడు దుమ్ముగూడెం మండలంలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలోని చత్తీస్గడ్ రాష్ట్రంకు ఆనుకొని ఉన్న లింగాపురం, రాజ గుంపు జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండకుండా చూసి, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజు వచ్చేలా చూడాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఈసారి ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్సిఆర్పి క్రమం తప్పకుండా ఉద్దీపకంలోని ప్రతి అంశం ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న జిపిఎస్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి విటల్ బాబు, ఉపాధ్యాయులు శ్రీమతి ముత్తమ్మ, చరణ్ కుమార్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

# మదర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత దుప్పట్ల పంపిణి

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 12 ( డిడి 9 వార్త )**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మదర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్లు పంపిణీ చేసినట్లు మధర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పేర్కొన్నారు మండల సుబ్లేడు గోల్ తండా తిరుమలాయపాలెం ఆయా గ్రామాల్లో వృద్ధులకు మదర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మదర్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు గండమల్ల ఐసయ్య పప్పుల శ్రీనివాసరావు పదముత్తు హాజరయ్య నూక తొట్టి సాల్మన్ రాజు చారి కిరణ్ ధరావత్ ఆటో జైత్ కొండమీది మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయిబాబా మందిరానికి రూ. 1.50 లక్షల విరాళం

**భద్రాచలం, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త):**

జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం భక్తి, సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ అభివృద్ధి మరియు అన్నదాన కార్యక్రమాల కోసం భక్తులు ఉదారంగా విరాళాలు అందజేశారు. చలవాది నాగేశ్వరరావు - రాజకుమారి దంపతులు రూ.1 లక్ష విరాళం అందజేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అదే విధంగా నాళం పట్టాభి - మంజుల దంపతులు సుమారు రూ.50 వేల వ్యయంతో 1000 మందికి అన్నదానం నిర్వహించి సేవా స్ఫూర్తిని ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు దాతలను శాలువాలతో సన్మానించి, బాబా వారి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలు అందజేశారు.

కార్యక్రమంలో కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో ఆలయంలో సేవా కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



# ఓటమి భయంతో గందరగోళం

- పదవ వార్డులోనే ఎందుకిలా...?
- మిండా హరిబాబు వెలుగుతున్న అగ్నిజ్వాల
- దుష్ప్రచారాలతో గెలుపుని ఆపలేరూ, ప్రజలను గెలవలేరు
- ఉపసర్పంచ్,ఎంపీటీసీ, నేడు మున్సిపల్ నెంబర్ తో హ్యాట్రిక్ ఖాయం
- ప్రారంభమైన కొందరిలో సంబరాలు, కొందరు గందరగోళాల అంతరాయాలు



**అశ్వరావుపేట:ఫిబ్రవరి12 (డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన తదన అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రోజున మున్సిపాలిటీ ఎన్నికలు అన్ని పార్టీల సమక్షంలో రసవత్తరంగా కొనసాగాయి, నేడు ఫలితాలు విడుదల కానున్న భయ్యేందన పట్టిన అభ్యర్థులకు ఏకంగా అశ్వరావుపేట పదో వార్డులో అసత్య ప్రచార గందరగోళాన్ని బహిరంగంగా ప్రదర్శిస్తుండటం విడ్డూరంగా మారింది, అధికార పార్టీ ఆధీనంలో పోటీ చేసిన మిండా. హరిబాబు ఓటర్లను బహుమతులతో ప్రలోభింప చేశాడని చెప్పుకొస్తా పలువురు ప్రత్యర్థులను నవ్వుల పాలు చేస్తుంది, ఘర్షణ వాతావరణాన్ని తలపించే విధంగా అమాయక ప్రజలను ఉసిగొలుపుతూ ఏకంగా రహదారులపైకే గుంపులు ఏర్పాటు చేస్తూ ఉచక్షణారహిత ప్రచారాలు చేస్తా ఉండటం ఆలోచింపదగ్గ విషయంగా మారింది,

**యాట్రిక్ సాధిస్తా....!**

మున్సిపాలిటీ కాకమునుపల పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసిన మిండా హరిబాబు ఉప సర్పంచ్ గా కొనసాగటం, తర్వాత ఎంపీటీసీ ఎన్నికల్లో విజయాన్ని అందుకొని సింహాసనాన్ని అధిష్టించడం ప్రస్తుతం ప్రత్యర్థులకు ఓర్వలేని స్థితిగా మారింది, గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క ప్రజానీకాల్ల సమస్యను సీప్ క్లీన్ చేశానని ప్రజల ఆధార అభిమానాలు తనపై పూర్తిగా ఉన్నాయని, మునిసిపల్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా విజయం సాధించడానికి నేడు సిద్ధంగా ఉన్నానని, ఈ విజయం కనుక ప్రజలు మనస్పూర్తిగా ఆస్వాదిస్తే హ్యాట్రిక్ సాధిస్తానని, పాలన మాత్రం నియంత్రణగా చేస్తానని అన్నారు,

**గందరగోళం ఎందుకు....?**

కేవలం ఓటర్లను ప్రలోవితం చేశానని దుష్ప్రచారంతో అమాయకపు ఓటర్లలో గుబులు రేపి చిచ్చును పెట్టి కక్ష సాధింపుకు పాల్పడటమే లక్ష్యంగా చేస్తున్నందుకు చింతిస్తున్నానని మిండా. హరిబాబు ఆవేదన చెందారు,

**గెలుపోటములు సహజం**

పోటీలో గెలుపోటములు సహజమని అవి ఎన్నటికీ స్థిరము కాదని లక్ష చేతన దిశలో స్థానిక ప్రజల పరిస్థితులను ఆధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేయడమే చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళటంలో ప్రముఖ పాత్రను వహిస్తానని, అభివృద్ధి బాటను మరిచి గందరగోరాలకు తెరలేపటం విడ్డూరంగా ఉందని ఆకాంక్షించారు,

**ప్రజల పక్షానే ఉంటా...?**

వెలుగుతున్న అగ్ని జ్వాల కాంతిని ప్రజలకు ప్రసరింప చేస్తానని, వెన్నలాంటి తన మనసును అర్థం చేసుకున్న స్థానిక ప్రజానీకానికి మనసారా శిరస్సు వంచి ప్రార్థిస్తున్నానని, ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అన్నివేళల అందుబాటులా ఉంటూ సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత చేరువవటమే లక్ష్యామని మిండా హరిబాబు తెలిపారు,

**గుండెల్లో గుబులు**

స్థానిక ప్రజానీకానికి చేసిన సేవ దృకృదాలు మరవలేని రీతిలో ఉన్నాయని ప్రత్యర్థులు తనను చూసి భయాందోళనకు గురవుతున్నారని ఎన్నికల ఫలితాలు విడుదల కాకముందలే ప్రత్యర్థుల గుండెల్లో గుబులు మొదలవుతుందని కావాలనే కేవలం గా కక్షపూరితముతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్తానని తెలిపారు.



## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మర్యాదపూర్వక ఆహ్వానం..

**మణుగూరు. ఫిబ్రవరి 12 (డి డి 9వార్త)**

శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15, 2026న నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ను మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలన్నారు. సమాజ ఐక్యతకు సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆదర్శమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ ఉదయం 11.00 గంటలకు శేషగిరి నగర్, హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ర్యాలీ, పూజా కార్యక్రమాలు, భోగ్ బండారో, సభా కార్యక్రమం మరియు ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వేడుకలకు భక్తులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, నియోజకవర్గ అధ్యక్షులు ఇస్లావత్ కోటియా, మణుగూరు మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మహిళా ఉపాధ్యక్షురాలు గుగులోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.మణుగూరు సేవాలాల్ సేన కమిటీ వారు ప్రత్యేకంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఆహ్వానించడం జరిగింది.





# ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- నేడు ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం
- రెండు రౌండ్లలో 60 టేబుల్ లపై ఓట్లు లెక్కింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లుu జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.
రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు.
ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు.
ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు.
కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థ వంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఉత్కంఠభరితంగా 'తాటి ప్రసాద్ మెమోరియల్' క్రికెట్ టోర్నీ

- **రామవరంపై తుమ్మలచెరువు ఘనవిజయం**
- **బహుమతులు అందజేసిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ**

**అశ్వాపురం, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త)**

మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తాటి ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్' గురువారం ఉత్కంఠభరితంగా ముగిసింది. ఫైనల్ పోరులో తుమ్మల చెరువు, రామవరం జట్లు తలపడగా.. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో తుమ్మలచెరువు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ఈ ముగింపు వేడుకలకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అశ్వాపురానికి చెందిన 'నరేష్ డయాగ్నస్టిక్స్' అధినేత సున్నం నరేష్ స్పాన్సర్ చేసిన రూ. 10,116/ ప్రథమ బహుమతిని ట్రైనీ కలెక్టర్ చేతుల మీదుగా తుమ్మలచెరువు జట్టు సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నీలు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందని ప్రశంసించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిధర్ స్థానిక సర్పంచ్ యట్టి నరేష్, టోర్నమెంట్ నిర్వాహకులు, అల్లూరి సీతారామరాజు యూత్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు

# ఓడిపోతానన్న భయం.. పంచిన 'నజరానాలు' వెనక్కివ్వాలంటూ కాంగ్రెస్ అభ్యర్థి రచ్చ

- **అశ్వరావుపేటలో వింత ఘటన**
- **రోడ్డెక్కిన మహిళలు.. కుక్కర్లు వాపస్**



**అశ్వరావుపేట, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త)**

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూడటం సహజం. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో మాత్రం ఒక అభ్యర్థి ఫలితాలు రాకముందే 'సీన్' రివర్స్ చేశారు. తాను ఓడిపోతానన్న భయంతో, ఓటర్లకు పంపిణీ చేసిన నగదు, బహుమతులను వెనక్కి ఇవ్వాలంటూ ఇల్లిల్లూ తిరిగి గొడవకు దిగడం ఇప్పుడు నియోజకవర్గంలో సంచలనంగా మారింది.

నమ్మకం పోయింది.. నగదు ఇచ్చేయండి

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి హరిబాబు గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీగా ఖర్చు చేసినట్లు సమాచారం. ఇంటింటికీ తిరిగి హామీలు ఇవ్వడమే కాకుండా, తెరవెనుక ఒక్కో ఓటుకు రూ. 2,500 నగదుతో పాటు ఒక ప్రెజర్ కుక్కర్‌ను బహుమతిగా పంచారు. బుధవారం పోలింగ్ ముగియడంతో అందరిలాగే హరిబాబు కూడా లెక్కలు వేసుకున్నారు. అయితే, గ్రౌండ్ లెవల్ రిపోర్ట్స్ చూశాక తనకు ఓట్లు పడలేదని, ఓటమి ఖాయమని ఆయన నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.

మహిళల ఆగ్రహం.. రోడ్డుపై కుక్కర్లు!

గురువారం ఉదయం నుంచే హరిబాబు తన అనుచరులతో కలిసి ఓటర్ల ఇళ్లకు వెళ్లారు. "మీరు నాకు ఓటు వేయలేదని అర్థమైంది.. నేను ఇచ్చిన డబ్బులు, కుక్కర్లు నాకు వెనక్కి ఇచ్చేయండి" అంటూ గొడవకు దిగారు. దీంతో విస్తుపోవడం ఓటర్ల వంతయ్యింది. ఫలితాలు రాకముందే తమపై ఇలాంటి ఆరోపణలు చేయడంపై ఆగ్రహించిన వార్డు మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ధర్నాకు దిగారు. అభ్యర్థి ఇచ్చిన కుక్కర్లను రోడ్డుపై పడేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

చర్చనీయాంశంగా మారిన అభ్యర్థి తీరు

నిన్నటి వరకు చేతులు జోడించి ఓట్లు అడిగిన అభ్యర్థి, ఈరోజు ఇలా 'వసూల్ రాజా' అవతారం ఎత్తడం చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే అభ్యర్థి ఆత్మరక్షణలో పడి ఇలాంటి చర్యలకు పాల్పడటం అశ్వరావుపేటలో హాట్ టాపిక్‌గా మారింది.

# పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించడం

- **ప్లాస్టిక్ బాటిల్స్ ద్వారా జరిగే కాలుష్యాన్ని నివారించడమే**

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 12 ( డిడి 9 వార్త)**

తిరుమలాయపాలెం మండలం పరిధిలోని సుబ్లేడు ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు అందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ ని అందించిన ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న బాలబాలికలు అందరికీ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని, స్టీల్ వాటర్ బాటిల్స్ ని పంపిణీ చేశారు. ఒక్కొక్కటి 500 రూపాయల విలువైన 120 స్టీల్ బాటిల్ లను పంపిణీ చేశారు. తమ సొంత ఖర్చుతో విద్యార్థినీ విద్యార్థులకు ప్లాస్టిక్ వాటర్ బాటిల్ నుండి విముక్తి కల్పించడం కోసం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణ కాలుష్యం పైన అవగాహన పెరగాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ అనే కాలుష్య భూతాన్ని నివారించాలనే సంకల్పాన్ని విద్యార్థులలో కల్పించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులందరూ తమ తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి ఈ విషయాలను వివరిస్తూ,సమాజంలోని అందరిని కూడా చైతన్యవంతం చేసే దిశగా ముందుకు కదలాలని ఉద్బోధించారు.సుబ్లేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాలను డీఈవో సందర్శించినప్పుడు విద్యార్థులు ప్లాస్టిక్



వాటర్ బాటిల్స్ ని ఉపయోగించడానికి చూసి చలించి పోయిన జిల్లా విద్యాశాఖ అధికారి తమ సొంత నిధులతో విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ ని పంపిణీ చేయడం చాలా హర్షించదగిన విషయమని దీనిని మిగతా వారందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.వాటర్ బాటిల్స్ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు కేరింతలు హర్షధ్వానాల మధ్య తమ సంతోషాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యకి తెలియజేశారు

ప్లాస్టిక్ వాటర్ బాటిల్ల కాలుష్యం బారిన తాము పడకుండా, తమ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ పేరెంట్స్ లాగానే ఆలోచించి ,ఆదరించి, మాకు స్టీల్ వాటర్ బాటిల్స్ ని డీఈఓ అందించటం గొప్ప మరిచిపోలేని మధురానుభూతి అని వారు పేర్కొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 12( డిడి 9 వార్త)**
**బ్యూరో**

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుగారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య* తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామునూరు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడుకి ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్‌కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర మేడారంలో నిర్వహించడం వంటి ప్రాధాన్యతలను వివరించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి , గడ్డం వంశీకృష్ణ గపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# వైద్య సేవల్లో అలసత్వం వద్దు

**భద్రాచలం, ఫిబ్రవరి 12 (డిడి9 వార్త)**

నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే ప్రత్యేకంగా చిన్నారుల వార్డును సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న తల్లులు, పిల్లలతో స్వయంగా మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా? మందులు ఉచితంగా అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల పట్ల రోగుల కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేయడంతో, ఎమ్మెల్యే ఆసుపత్రి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్స్ (మధ్యాహ్న భోజన) కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రోగుల సహాయకులకు స్వయంగా టిఫిన్ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతతో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, ఆసుపత్రి సిబ్బందితో పాటు స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు యూత్ విభాగం నాయకులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెకు వెల్లివెత్తిన మద్దతు..

- **వెంకటాపురం మండల కేంద్రంలో కార్మిక శక్తి ప్రదర్శన..**
- **సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**




**ఫిబ్రవరి 12 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శివాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా, ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ములుగు జిల్లా సి.పి.ఐ.ఎం కార్యదర్శి బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారత కార్మిక వర్గం చేస్తున్న ఎనిమిదవ దేశవ్యాప్త సమ్మె ఇది అని అన్నారు. కార్మికులు, జీవులు, వ్యవసాయ కార్మికులు రైతుల జీవన ఉపాధి మీద మునుపెన్నడూ లేనంత తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. సంస్కరణ పేరిట మోడీ ప్రభుత్వం యదేచ్ఛగా దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శతాబ్ద కాలం పాటు కార్మికులు సమరశీల పోరాటాలు అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులను, లేబర్ కోడ్ పేరిట కాలరాయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం పెట్టుకున్న హక్కును ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు పరచాలని చూస్తున్నారని, మతతత్వం కార్పోరేట్ శక్తులు కార్మిక వర్గాన్ని అస్తిత్వ రాజకీయాల పేరిట విడగొట్టి వాళ్ళల్లో వాళ్లకు గొడవలు పెట్టి, దేశ సంపదలను, జాతి వనరులను అడ్డు అదుపు లేకుండా మోడీ ప్రభుత్వం కొల్లగొడుతుందని ఆయన ఆరోపించారు . లేబర్ కోడ్ లను వెంటనే రద్దు పరచాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ఆయన డిమాండ్ చేశారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునర్ధించాలి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జ్ఞానం వాసు. సభను ఉద్దేశించి వెంకటాపురం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జ్ఞానం వాసు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని, ఉద్యోగంపై చేస్తున్న పోరాటంగా ఈ సమయంలో చూడాలని ఆయన కోరారు. వివిధ ప్రభుత్వ విభాగాలలో ప్రభుత్వరంగ సంస్థలలో ఉన్న లక్షలాది కార్లను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్ సంస్కరణ బిల్లు, వీటివల్ల రైతులకు ప్రజలందరికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహ చారి, బి ఎన్ కుమారి, రత్నకుమారి, ప్రేమ కుమారి, సడాలు, రంజిత్, జనగం శ్రీను, రాంప్రసాద్, సుధాకర్, అశోక్, వీరబ్రహ్మం, నాగమణి, ఉష, భాగ్య, ప్రభావతి, లక్ష్మీ పోషాలు, సమ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి 'స్తంభన'.. కార్మిక గర్జన

- **మోడీ సర్కార్ విధానాలపై భగ్గుమన్న కార్మికులు**
- **పట్టణంలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె**
- **లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు ఐక్య పోరాటాలు ఆగవు - ఏజే రమేష్**
- **సంఘీభావం ప్రకటించిన ఏఐటీయూసీ, టీఎస్ యుటిఎఫ్**




**భద్రాచలం, ఫిబ్రవరి 12 ( డిడి9 వార్త )**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం భద్రాచలంలో కార్మిక లోకం ఉప్పెనలా కదిలింది. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని నిరసిస్తూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెతో భద్రాద్రి పట్టణం స్తంభించిపోయింది. కార్మిక వాడలు, అడ్డాలు నిర్మానుష్యంగా మారగా, వేలాది మంది కార్మికులు పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

**హక్కులను కాలరాస్తే ఊరుకోం: ఏజే రమేష్**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకే కేంద్రం లేబర్ కోడ్లను తెస్తోందని మండిపడ్డారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం, యూనియన్ల ఏర్పాటును అడ్డుకోవడం వంటి చర్యలు నిరంకుశత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీని నీరుగారుస్తున్నారు: ఎం.బి. నర్సారెడ్డి**

సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ.. వామపక్షాల పోరాటంతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. విదేశీ విత్తన కంపెనీల ప్రయోజనాల కోసం రైతులకు గిట్టుబాటు ధర దక్కకుండా చేస్తున్నారని, కార్మికులుకర్షకులు ఐక్యమై మోడీ సర్కార్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు.

**ఐక్యంగా పోరాడుతాం: ఏఐటీయూసీ, యుటిఎఫ్**

కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శివాజీ హెచ్చరించారు. ఈ పోరాటానికి టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మిక కుటుంబాల పిల్లలే ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారి జీవనోపాధి దెబ్బతింటే అది విద్యావ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఆశా, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథక వర్కర్లు, గ్రామ పంచాయతీ, శానిటేషన్ సిబ్బంది, జిసిసి హమాలీలు, ఎల్ఐసీ ఏవోఐ ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, మునిగల శివప్రశాంత్ తదితరులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.






# సీఐటీయూ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భారీ ర్యాలీ

- **నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**
- **వీబీజీ రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలె,,**
- **ఉపాధి హామీ పథకాన్ని యధావిదంగా చేయలె**
- **టి ఏ జి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి.**
- **అంగన్వాడి జిల్లా కార్యదర్శి సమ్మక్క,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త ఫిబ్రవరి 12**

తాడ్వాయిలో కేంద్ర,,రాష్ట్రప్రభుత్వాల నిర్లక్షాన్ని నిరశిస్తూ రాస్తారోకో నిర్వహించారు,

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తాడువాయి మండల కేంద్రంలో దుగ్గి చిరంజీవి అధ్యక్షతన ఆశా వర్కర్లు అంగన్వాడీలు భవనిర్మాణ కార్మికులు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం హమాలీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను పూర్తిగా కాలరాస్తుందని ఇందులో భాగంగా కార్మికులు పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని వాటిని వెనక్కి తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు అంగన్వాడీలకు ఫిక్స్డ వేతనం నిర్వహించి పీఎఫ్ సాకార్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు ఈ మధ్యకాలంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు దీని వల్ల ఉపాధి కార్మికులకు వేతనాలు తగ్గే అవకాశం ఉన్నదని అదేవిధంగా బడ్జెట్ భారం పూర్తిగా రాష్ట్రాల మీద పడే ప్రభావం ఉన్నదని దీని కారణంగా ఉపాధి అవకాశాలు కార్మికులు కోల్పోయే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నదని ఆయన అన్నారు దేవుని పేరు చెబుతూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని ఆపేయాలని దీనివల్ల భవిష్యత్ కాలంలో స్మార్ట్ మీటర్లు పెట్టి ఉచిత కరెంటు లేకుండా చేసి విద్యుత్ వ్యవస్థ అనంత కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన విత్తన చట్టాన్ని రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు యుకె ప్రభాకర్, సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, చిట్టినేని శ్రీనివాస్, ఆశలు అంగన్వాడీలు నాలి సుధా, జి సరోజన అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు,భాగ్య,సమ్మక్క సరోజన రేణుక సరిత సుమలత లక్ష్మి రుక్మిణి రమ తదితరులు పాల్గొన్నారు.